bluebytes
news that matters

Thursday, October 21, 2010

**Lodha launches second project in Hyderabad**

Publication: Saakshi, Edition: Hyderabad, Journalist: Bureau, Page No: 13, Location: Middle-Center, Width(cms): 10, Height(cms): 6, Size(sq.cms): 60

# హైదరాబాద్‌లో 'లోధా' రెండో ప్రాజెక్టు

హైదరాబాద్, మ్యాన్‌సైన్: ప్రముఖ గృహ నిర్మాణ రంగ సంస్థ లోధా గ్రూప్ హైదరాబాద్‌లోని సనత్ నగర్‌లో భారీ ప్రాజెక్టు చేపట్టింది. 'కాసా ప్యారడిసో' పేరుతో నిర్మిస్తున్న గృహ సముదాయ నిర్మాణాల బ్రోచర్‌ను బుధవారం లోధా కార్యాలయంలో చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఆర్.కార్తీక్ విడుదల చేశారు. నగరంలో ప్రథమంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు మొదటి ఫేజ్‌లో రెండు, మూడు బెడ్‌రూంలకు సంబంధించి 300 ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఫ్లాట్ చదరపు అడుగు ₹2,997గా నిర్ణయించామన్నారు. ఒక్కో ఫ్లాట్ ధర ₹40 లక్షల నుంచి ₹70 లక్షల వరకు ఉంటుందని, ఇప్పటి వరకు 60 ఫ్లాట్లు బుకింగ్ అయ్యాయని వివరించారు.



ముంబైలో ఇలాంటి ఆధునిక పద్ధతిలో 7 ప్రాజెక్టులు నిర్మించామన్నారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న తమ వెంచర్‌లో జిమ్, కేఫ్, క్రికెట్‌పిచ్, చిల్డ్రన్ ప్లేగ్రౌండ్స్ సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన వివరించారు.